వరంగల్ వాయిస్
Evening Daily
www.warangalvoice.net
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 170 గురువారం | 04 జనవరి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5




## కాంగ్రెస్‌లో చేరిన షర్మిల

ఎట్టకేలకు వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం ఉదయం ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో షర్మిల కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. షర్మిల చేరికతో కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్టీపీ విలీనమైంది. కాంగ్రెస్‌లో వైఎస్సార్టీపీని విలీనం చేసినందుకు చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా షర్మిల చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా నిబద్ధతో పనిచేస్తానని షర్మిల స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పీసీసీ ప్రెసిడెంట్ రుద్రరాజు, పలువురు నేతలు పాల్గొన్నారు. **- వరంగల్ వాయిస్, వరంగల్**

# గులాబీ దళంలో..

# 'లోక్‌సభ' గుబులు




గులాబీ దళంలో పార్లమెంట్ గుబులు మొదలైంది. త్వరలో జరుగనున్న ఈ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి డూ ఆర్ డై గా మారాయనే చెప్పవచ్చు. రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కారు.. సారు.. పదహారు అన్న నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లినా ఆశించిన మేర ఆదరణ దక్కలేదు. మొత్తం 17 లోక్ సభ స్థానాలు ఉంటే తెలంగాణ ప్రజలు కేవలం తొమ్మిదింటికే గులాబీ పార్టీని పరిమితం చేశారు. ఇప్పుడు ఏ అధికారం లేకపోవడంతో ప్రజా తీర్పు ఎలా ఉంటుందోనన్న ఆందోళన ఆ పార్టీ నేతల్లో మొదలైంది. అయితే కేంద్రంలోనైనా చక్రం తిప్పాలంటే అధిక సంఖ్యలో పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకోవాల్సి ఉంటుంది. అందుకే ఆ పార్టీ నేతలు మరో మారు తెలంగాణ సెంటిమెంట్‌ను ఎత్తుకున్నారు. తెలంగాణ బలం.. తెలంగాణ గళం.. తెలంగాణ దళం పార్లమెంట్‌లో ఉండాలన్న ప్రచారాన్ని ప్రారంభించారు. లేకుంటే నష్టపోతామన్న సంకేతాలిస్తున్నారు. అయితే పార్టీని ప్రజలకు చేరువ చేయాలంటే బీఆర్ఎస్‌గా మార్చిన పార్టీ పేరును తిరిగి టీఆర్ఎస్ గా మార్చాలన్న డిమాండ్ పార్టీలో రోజు రోజుకూ పెరుగుతోంది.

- వరంగల్ వాయిస్, వరంగల్

**నాడు కారు.. సారు.. పదహారు**

**నేడు తెలంగాణ సెంటిమెంట్**

**బీఆర్ఎస్‌కు డూ ఆర్ డైగా మారిన ఎన్నికలు**

**టీఆర్ఎస్‌గా మార్చాలంటూ పెరుగుతున్న డిమాండ్**

**రెండు జాతీయ పార్టీలను కాదని ఓటేస్తారా అన్న భయం**

వివరాలు 2లో..

ఆరోగ్యం, ఐశ్వర్యాన్ని ప్రసాదించే..

## అనగాష్టమి వ్రతం

**పాల్గొన్న వేయి జంటలు | భక్తులతో కిటకిటలాడిన దత్త క్షేత్రం**



8లో..




8 లో..

## బ్రహ్మకుమారీల స్వర్ణోత్సవం

**6,7 తేదీల్లో వేడుకలు**

**నగరంలో ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు**

## ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలి

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించండి**

**వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య**



2లో

## ప్రజపాలనను సద్వినియోగం చేసుకోవాలి




**వరంగల్ వాయిస్, రేగొండ :** తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలలో భాగంగా గురువారం రేగొండ గ్రామంలో గ్రామ పంచాయతీ అవరణంలో ప్రజా పాలన ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజా పాలనలో అభయ హస్తం ఆరు గ్యారెంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియలో భాగంగా గురువారం మండలంలోని పలు గ్రామాల్లో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్ఐ జూపాక నరేష్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అభయహస్తంలో భాగంగా మహాలక్ష్మి, రైతు భరోసా, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత వంటి పథకాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ దరఖాస్తు స్వీకరణ పారదర్శకంగా ఉండాలని, దరఖాస్తు స్వీకరించిన తర్వాత రశీదు అందించాలని ఆదేశించారు. అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉంటుందని, దరఖాస్తు పూరింపులో హెల్ప్ డెస్క్ సిబ్బంది సహకారం అందించాలని సూచించారు. రేషన్ కార్డు లేకున్నా ఏ పథకాలకు అర్హులో వాటికి టిక్ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శి పోషాల కుమారస్వామి గౌడ్, కారోబార్ రమేష్ , అంగన్వాడీ నామాల రజిత, ఏడెల్లి సునీత, ఆశ వర్కర్ సాధనపెల్లి స్వప్న, మహిళ గ్రూప్ సంఘం సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దిలీప్ రాజ్ జన్మదినం వేడుకలు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రశాంత్ నగర్ లోని సహృదయ అనాథ ఆశ్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తనయుడు కేఆర్ దిలీప్ రాజ్ జన్మదినం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు అనాథాశ్రమ నిర్వాహకులు మహమ్మద్ చోటు 150పరీక్ష ప్యాడ్ పెన్నులు, పెన్సిల్స్ ఇచ్చి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆశ్రమంలో ఉన్న వృద్ధులతో సరదాగా ముచ్చటించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో అనాథ ఆశ్రమం నిర్వాహకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండలంలోని నీరుకుల్ల గ్రామానికి చెందిన ఉడుత నారాయణ స్వామి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిగా గురువారం వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వరంగల్ పార్లమెంట్ కాంటెస్టెడ్ ఎంపీ దొమ్మటి సాంబయ్య సానుభూతి తెలియజేసి వారి కుమారుడు ఉడుత మాధవ్ కు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా తోడుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి పాడి కల్పనా-ప్రతాప్ రెడ్డి, మండల ఎంపీపీ మార్క సుమలత-రజీనికర్, అల్ ఇండియా ఎన్ఎస్ యూఐ కోఆర్డినేటర్ మార్క అభినయ్, నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాయిడి జీవన్ రెడ్డి, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అండ్ పీఏసీఎస్ డైరెక్టర్ ఉడుత రాజేందర్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుమార్, మండల ఉపాధ్యక్షుడు నాగరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కిన్నెర ప్రేమ్ చందు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లిక మిర్చితో అధిక దిగుబడి

### రైతు క్షేత్ర ప్రదర్శన




**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** మండలంలోని వంగపల్లి గ్రామంలో యూనిసెం అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూరు కంపెనీ వారి హైబ్రిడ్ తేజ రకం మిర్చి తోటను రైతు క్షేత్ర ప్రదర్శనగా పెట్టడం జరిగింది. దాదాపు 250మంది రైతులు వచ్చి ఆ పంటను పరిశీలించారు. రైతు దోమటి నరేష్ వంగపల్లి మాట్లాడుతూ మల్లిక విత్తనం పెట్టుకోవడం వలన క్రింది నుంచి సైడ్ కొమ్మలు చాలా పొడవుగా వచ్చి క్రింది నుంచి కాపు కాసిందని, కాయ సైజు కూడా క్రింద నుంచి మీది కొస వరకు ఒకే రకంగా ఉన్నదన్నారు. చిక్కటి క్రాప్ వచ్చిందని, ఫస్ట్ కాపు, సెకండ్ కాపు కోసి మూడవ క్రాపు వరకు వెళ్లినట్లు వారు తెలిపారు. 30 నుంచి 35 క్వింటాళ్ల దిగుబడి వచ్చే విధంగా ఉందన్నారు. ఈ విత్తనాన్ని గత సంవత్సరంలో పెట్టానని, ఆ సంవత్సరం 29.50 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని పేర్కొన్నారు. ఈ విత్తనం రైతులు పెట్టుకోవడం వలన రైతులకు మంచి దిగుబడి వచ్చి రైతు సంతోషంగా ఉంటాడని రైతులకు సూచించారు. డిస్ట్రిబ్యూటర్ మణికంఠ ట్రేడర్స్ యాజమాని శ్రీరామ్ రవీందర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు మంచి విత్తనం ఎన్నుకోవడం వలన మంచి దిగుబడి పొందవచ్చని తెలియజేశారు. ఈ క్షేత్ర ప్రదర్శనకు మరిపెల్లి గూడెం, వంగపల్లి, చౌటుప్పర్తి, ముస్త్యాలపల్లి, గోపాలపురం, పంగిడిపల్లి, శనిగరం, నడికూడ, మడిపల్లి గ్రామాల నుంచి దాదాపు 250 మంది రైతులు వచ్చారు. ముఖ్యఅతిథిగా వంగపల్లి ఎంపీటీసీ ఇంజపల్లి రాములు, వార్డు మెంబర్లు రాజేందర్, అంజద్, రఘుపతితో పాటు కంపెనీ సేల్స్ ఆఫీసర్ అనిల్, తిరుపతి, రాజు, నరేష్, కమలాకర్ రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలతో ఉపాధి కూలీలకు తీరని నష్టం

### బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉపాధిహామీ పథకంలో చీటికి మాటికి అనేక మార్పులు చేస్తూ ఉపాధి కూలీలకు తీరని నష్టాన్నికలుగజేస్తు వారి పొట్టలను కొడుతున్నదని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు విమర్శించారు. ఉపాధి హామీ కూలీలకు పనుల కల్పనతో పాటు వేతనాల చెల్లింపులకు జాబ్ కార్డ్, ఆధార్, బ్యాంకు అకౌంట్ అనుసంధానంతో చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయం వల్ల దేశంలో కోట్లాది మంది కూలీలకు తీరని నష్టం జరుగుతున్నదన్నారు. వివిధ సాంకేతిక, ఇతర ఇబ్బందుల వల్ల అనేకమంది కూలీలు అనుసంధానం చేసుకోలేక పోయారన్నారు. మన రాష్ట్రంలో 82 లక్షల 23 వేల 310 మంది ఉపాధి కూలీలు ఉంటే 64లక్షల 18 వేల 955మందికి మాత్రమే అనుసంధానం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూలీల సంఖ్యను తగ్గించేందుకు క్రమక్రమేణా ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు చేయడం దారుణం అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేస్తూ చేసిన నిర్ణయాన్ని విరమించుకోవాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు. లేకుంటే ఈనెల 28 నుంచి 30 వరకు తమిళనాడులోని చెన్నైలోజరగనున్న బీకేఎంయూ జాతీయ సమితి సమావేశాలలో ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా పోరాడేందుకు తగిన కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని హెచ్చరించారు.

## ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** నియోజకవర్గ పరిధిలోని ఐనవోలు కక్కిరాలపల్లి గ్రామంలో అభయా హస్తం గ్యారెంటీ దరఖాస్తుల స్వీకరణ ప్రజా పాలన కార్యక్రమాన్ని గురువారం వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి వారికి అన్ని విధాలుగా సలహాలు, సూచనలు ఇస్తూ దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. ప్రజలందరూ కంగారు పడొద్దని, ఇది నిరంతర ప్రక్రియ అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవసరం అయితే ఇంకా కొన్ని రోజులు పెంచుకుందామని అన్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేష్ గౌడ్, టీపీసీసీ అధికార ప్రతినిధి మార్నేని వెంకటేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు ఏలీషా , గ్రామ శాఖ అధ్యక్షుడు పైడ్ల సంపత్, ఎమ్మార్వో, ఎంపీఓ, ఏపీవో, మెడికల్ ఆఫీసర్, పోలీస్ అధకారులు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వప్న మాధురి, ఆడేపు రామకృష్ణకు సావిత్రి పూలే అవార్డు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** హెచ్ఐవీ ఎయిడ్స్ నియంత్రణకు విశేషంగా కృషి చేస్తున్న వరంగల్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ స్వప్న మాధురికి బుధవారం సాయంత్రం హైదరాబాదు రవీంద్ర భారతిలో జరిగిన సావిత్రి బాయ్ పూలే 193వ జయంతి సందర్భంగా ఉత్తమ అవార్డును సావిత్రి బాయ్ పూలే ఫౌండేషన్ నిర్వాహకుడు మీనుగ గోపి నుంచి అందుకున్నారు.

### ఆడేపు రామకృష్ణకు..

హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణకు విశేషంగా కృషి చేస్తున్న వరంగల్ జిల్లా





ఐసీటీసీ సూపర్వైజర్ ఆడేపు రామకృష్ణకు బుధవారం సాయంత్రం హైదరాబాదు రవీంద్ర భారతిలో జరిగిన సావిత్రి బాయ్ పూలే 193వ జయంతి సందర్భంగా ఉత్తమ అవార్డు సావిత్రి బాయ్ పూలే ఫౌండేషన్ నిర్వాహకులు మీనుగ గోపి తదితరుల నుంచి అందుకున్నారు. ఈ సందర్భంగా ఆడేపు రామకృష్ణను అడిషనల్ డీఎంహెచ్ఓ డా.మదన్ మోహన్, నీలారపు అశోక్ కుమార్, రాపర్తి సురేష్, గుర్రం రమేష్, తోటకూర కమలాకర్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి సిబ్బంది, తదితరులు అభినందించారు.

# ప్రాణం ఉన్నంత వరకు ప్రజల మధ్యలోనే ఉంటా

## సమస్యలపై పోరాడుతా
## మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** గొంతులో ప్రాణం ఉన్నంత వరకు ప్రజల మధ్యలోనే ఉంటానని, ప్రజా సమస్యలపై పోరాడుతానని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. పర్వతగిరి మండలం కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో పర్వతగిరి మండల ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ 2013లో నియోజకవర్గ బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని అన్నారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటున్నానని, నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేయడమే ప్రథమ కర్తవ్యమని తెలిపారు. పార్టీ నాయకులను, కార్యకర్తలను సర్పంచులుగా, ఎంపీటీసీలుగా గెలిపించుకోవడమే లక్ష్యమని స్పష్టం చేశారు. 2014, 2018లో పార్టీ గెలుపు కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేశారని అన్నారు. ఈ ఎన్నికలలో జరిగిన దానికి ఎవరు బాధ పడవద్దన్నారు. ప్రజల మధ్య ఉంటూ సమస్యలపై పోరాడుతానని తేల్చి చెప్పారు. ప్రజా సంక్షేమమే మన లక్ష్యమని, పార్టీ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కృషి చేశారన్నారు. పార్టీ కోసం పాటుపడిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమ పార్టీ మనది.... ఉద్యమ స్ఫూర్తితోనే ముందుకు వెళ్దామన్నారు. త్వరలో జరగబోయే సర్పంచ్, పార్లమెంట్ ఎన్నికలలో గులాబీ జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమని, ఎవరూ అధర్య పడొద్దన్నారు. మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్దామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. నియోజకవర్గంలో జరిగే అభివృద్ధిని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుమార్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు సర్వర్, ఎంపీపీ కమల -పంతులు, పాక్స్ చైర్మన్ మనోజ్, దేవేందర్, వైస్ ఎంపీపీ రాజేశ్వర రావు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి, మండల రైతు బందు కో ఆర్డినేటర్ శ్రీను, మాజీ మార్కెట్ డైరక్టర్ ఏకాంతం గౌడ్, మాజీ జడ్పీటీసీ రాములు, సీనియర్ నాయకులు భాస్కర్ రావు, వెంకటేశ్వర రావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయోధ్య రామాలయ అక్షింతల పంపిణీ




**వరంగల్ వాయిస్, వరంగల్ :** మసీదు గల్లీలో అన్ని ఇండ్లలో శ్రీరాముల సురేష్ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీ రామాలయ అక్షింతలు పంపిణీ చేశారు. ఈ అక్షింతలు స్వీకరించిన వారు అయోధ్యలో 22న ప్రతిష్ఠ కార్యక్రమం అయిపోయిన తర్వాత వారిపై వేసుకోవాలన్నారు. మన ఇంట్లోని దేవుళ్ల ముందు, రెండు దీపాలు, ఇంటి ముందు రెండు దీపాలు, తులసి కోట ముందు ఒక దీపం వెలిగించి శ్రీరామ శ్రీరామా అని కుటుంబ సభ్యులంతా స్మరించుకుంటే ఎన్నో జన్మల పుణ్యఫలం దక్కుతుందన్నారు.

# వ్యవసాయ కమిటీలను రద్దు చేయాలి



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** రాష్ట్రంలో వివిధ జిల్లాలో ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీలను వెంటనే రద్దు చేయాలని గురువారం డోర్నకల్ మండల కాంగ్రెస్ నాయకులు మాధ శ్రీనివాస్, తాళ్లూరి హనుమా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావును కలిసి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు బలపర్చిన వ్యవసాయ మార్కెట్ కమిటీలను రద్దు చేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపుకు కృషి చేసిన తమలాంటి నాయకులును గుర్తించి వారి సేవలు, సామర్థ్యాలను పరిశీలించాలని కోరారు. కమిటీలను వెంటనే రద్దు చేసేందుకు సీఎం చొరవ చూపి జీవో విడదల చేయాలన్నారు.

# నేర్చుకోవాల్సిన అంశాలపై నిరంతర ధ్యాసతోనే విజయం



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** విద్యార్థిని విద్యార్థులకు నేర్చుకోవాల్సిన అంశాలపై నిరంతర ధ్యాస ఉన్నప్పుడే విజయం లభిస్తుందని హార్టఫుల్ ఫౌండేషన్ ప్రతినినిధి రాధిక అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వార్షిక పరీక్షల సంసిద్ధత -మెలకువలు పై విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ప్రిన్సిపాల్ ఆస్నాల శ్రీనివాస్ అధ్యక్ష్యతన జరిగిన ఈ సమావేశంలో రాధిక మాట్లాడుతూ ఒత్తిడి, భారం, భాద్యతలు లేని స్వేచ్ఛాయుత మనసును కలిగి ఉంటారని ఏకాగ్రతతో అభ్యసించినప్పుడే వారి మెదళ్లలో అనంతమైన జ్ఞానం నింపబడుతుందని అన్నారు. శరీరానికి వ్యాయామంలాగా మనస్సు, హృదయానికి ధ్యానం అధ్యయనం ముఖ్యమని, తద్వారా శాంతియుత జ్ఞాన సమాజం ఏర్పడుతుందని అన్నారు. కళాశాల విద్యార్థుల అవసరాలను పౌర సమాజం సహాయంతో నెరవేరుస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాస్ కృషి ఎందరికో ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా ముప్పై వేల విలువ గల పరీక్ష ప్యాడ్లు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు చంద్రమౌళి, రాజు, యన్ యన్ ఎస్ అధికారి జ్యోతి, అధ్యాపకులు కనకయ్య, కరుణాకర్, ప్రభాకర్ , అజం, గణేష్, గోపాలకృష్ణ, సదానందం, బాబూరావు, రాములు, మంజుల, వెంకట్, విద్యార్థులకు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలో హనుమకొండ కుడా కాలనికి చెందిన సిరాజ్ (విశ్రాంత డెవలప్ మెంట్ ఆఫీసర్ ఎల్ఐసీ) చలిని దృష్టిలో పెట్టుకొని అనాథ వృద్ధులకు అవసరమైన డ్రస్సులు, చద్దర్లు, పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా స్వయంకృషి నిర్వాహకులు శుభ మాట్లాడుతూ పెరుగుతున్న చలిని దృష్టిలో పెట్టుకొని బట్టలను తీసుకొచ్చిన సిరాజ్ కు, సహకరించిన సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.

# పోలీస్ స్టేషన్లలో వయోవృద్ధుల సలహా కమిటీ ఏర్పాటు చేయాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు వరంగల్ మట్టెవాడ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బోనాల కిషన్ ను గురువారం కలిశారు. వరంగల్ నగరంలోని వయోవృద్ధుల సమస్యలను, ముఖ్యంగా కుటుంబ పరమైన సమస్యలను పరిష్కరించడం నిమిత్తం తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లు మట్టెవాడ, ఇంత జార్ గంజ్, మిల్స్ కాలనీ లలో వచ్చు వృద్ధుల సమస్యలకు పరిష్కారానికి గాను 2007చట్టాన్ని అనుసరించి ప్రతి పోలీస్ స్టేషన్ లో వయోవృద్ధుల సలహా కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు బాగున్నాయని, ఆయా కార్యక్రమాలకు సహకరిస్తానని అన్నారు. ముఖ్యంగా వరంగల్ నగరంలోని కుటుంబ సభ్యులు తమ తల్లిదండ్రులను వృద్ధులను పోషించాలన్నారు. సంరక్షించే బాధ్యత కూడా కుటుంబ సభ్యుల పైననే ఉందని, ముఖ్యంగా కొడుకు కోడళ్ల పైననే ఉందని, గౌరవంగా చూసుకోవాలని, వేధించవద్దని, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బోనాల కిషన్ అన్నారు. తల్లిదండ్రుల వయోవృద్ధుల చట్టం 2007నియమావళి 2011 ప్రకారం అందరం చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, వృద్ధులను పోషించాలి, గౌరవించాలని కోరారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ అధ్యక్షుడు కొండ్రెడ్డి మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు కందుల గోవర్ధన్, జాయింట్ సెక్రెటరీ రాజేంద్రప్రసాద్, సలహాదారుడు డి.రాజమౌళి పాల్గొన్నారు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బత్తుల రాహుల్ బాబు (బిందాస్) చారిటబుల్ ట్రస్ట్ జ్యోతిబస్ నగర్ కాలనీ ఆధ్వర్యంలో గురువారం అక్షరకాలనీ, పెద్దమ్మ గడ్డ, పెట్రోల్ పంప్ ముందు యాదవనగర్ లో దాదాపు 400 నుంచి 500 మందికి దుప్పట్లను బత్తుల రాహుల్ బాబు బిందాస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బత్తుల రమేశ్ బాబు, వైస్ చైర్మన్ బత్తుల సరిత పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జి .రమేష్ మహేందర్, మహేష్, గోరంట్ల రాజు, కె .శ్రీనివాస్, డి .నరేందర్, ఇ.మల్లేశ్, కె.సురేశ్, ఓంకార్, ప్రకాష్, మహేష్ దార్వజమ, పుపాల స్వరూప, చిన్నరాజు, రాయబారపు రజిత పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**వరంగల్ వాయిస్, పరకాల :** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి కుమారుడు యశ్వంత్ సాయి రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గురువారం పట్టణంలో అంబేద్కర్ సెంటర్ చింతల్ గ్రౌండ్ లో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, కూరాకుల భారతి అంతర్జాతీయ క్రీడాకారిణి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోలాహలం మధ్య పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, నాగారం గ్రామ సర్పంచ్ కట్కూరి స్రవంతి -దేవేందర్ రెడ్డి దంపతుల కుమారుడు యశ్వంత్ సాయి రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. అనంతరం క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం చేసిన ఎమ్మెల్యే బ్యాటింగ్ చేసి టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకురాలు, అంతర్జాతీయ క్రీడాకారిణి కూరాకుల భారతి , డీసీసీ చేనేత సెల్ హనుమకొండ జిల్లా చైర్మన్ దాసరి భిక్షపతి, గీసుకొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్, నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, పరకాల బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, రాయపర్తి ఎంపీటీసీ పర్నెం మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ గాదె శంకరయ్య, పరకాల కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, వెల్లంపల్లి మాజీ సర్పంచ్ నలుబాల కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి రవి, మల్లక్కపేట మాజీ సర్పంచ్ అల్లం రఘునారయాణ, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, ఎస్సీ సెల్ నాయకులు బొమ్మకంటి చంద్రమౌళి, వరికోల్ మధుకర్, నాగారం గ్రామ ఉప సర్పంచ్ కోసరి రాజు, మల్లక్కపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు మామునూరు రాజు, పైడిపల్లి గ్రామం బండి కుమార్, సీనియర్ నాయకులు గుండెల్లి సదన్ కుమార్, బొచ్చు మోహన్, కొండా యువజన సంఘం నాయకులు మాచబోయిన అజయ్ యాదవ్ పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ శ్రీయ



**వరంగల్ వాయిస్, ములుగు :** వెంకటాపూర్ (రామప్ప )మండలంలోని లక్ష్మీదేవి పేట ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాలలను ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీయ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, విద్యాబోధనపై విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల వివరాలను సేకరించారు. జడ్పీ పి హెచ్ ఎస్ స్కూల్లో స్లీపర్, అటెండర్, స్కావెంజర్ లేనందున ప్రధానోపాధ్యాయుల కోరిక మేరకు డిప్యూటేషన్ పై పంపిస్తామని హామీ ఇచ్చారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి రాందేవ్, పాఠశాలలో విద్యార్థులకు మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీలో నిర్మించిన సులభ్ (మరుగుదొడ్ల)లో వెళ్లడం జరుగుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. సంబంధిత అధికారులతో మాట్లాడి విద్యార్థులకు బాత్ రూములు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జి రాందేవ్, ఉపాధ్యాయులు సురేష్, ఎండీ సర్వర్ అహ్మద్, గాయత్రి, సుధాకర్, తన్వీర్, శ్రీను తదితర ఉపాధ్యాయులు ఉన్నారు.

## కేటీఆర్ ఆరోపణలు అర్థరహితం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కాంగ్రెస్ 420 హామీలు అంటూ కేటీ రామారావు బుక్ లెట్ ను విడుదల చేయడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే కొలమానమని ఆయనకు తెలియకపోవడం ఆయనకు ప్రజాస్వామ్యం పట్ల చిత్తశుద్ధి లేదని అర్థమవుతుందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెంది, ప్రజల చేతిలో చీత్కారానికి గురై మతిభ్రమించి కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అహంకారపూరితంగా మాట్లాడుతున్న కేటీఆర్ ఖబర్దారని హెచ్చరించారు. ఎవచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ తుడిచిపెట్టుకుపోతుందన్నారు. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో పరిణితి చెందిన నాయకుడిగా పాలన సాగిస్తూ గత ముఖ్యమంత్రులను మరిపిస్తున్నారని కొనియాడారు.

## హాకీ క్రీడాకారుడికి సీపీ అభినందన



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ లో హాకీ క్రీడలో రాణించిన విద్యార్థిని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు. సుబేదారి ఇన్ స్పెక్టర్ మహమ్మద్ అబ్దుల్ షూకూర్ తనయుడు మహమ్మద్ అబ్దుల్ హన్నన్ గత నెల డిసెంబర్ 28నుంచి జనవరి 1 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం, గ్వాలియర్ జరిగిన జాతీయ స్కూల్ గేమ్స్ లో తెలంగాణ రాష్ట్రం తరుపున హాకీ క్రీడలో పలు పోటీల్లో పాల్గొన్ని తెలంగాణ హాకీ జట్టు గెలుపులో కీలకంగా నిలిచాడు. ఈ సందర్భంగా క్రీడల శాఖ జారీ చేసిన సర్టిఫికెట్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ హాకీ క్రీడాకారుడు హన్నన్ అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తమ పిల్లలను చదువుతో పాటు క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సాహించాలని. ముఖ్యంగా నిరంతరం విధులు నిర్వహిస్తూనే తన కుమారుడిని క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సహించిన సుబేదారి ఇన్ స్పెక్టర్ షుకూర్ ను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## దిలీప్ రాజ్ జన్మదినం సందర్భంగా నోట్ బుక్స్ పంపిణీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తనయుడు దిలీప్ రాజు పుట్టిన రోజు వేడుకలు 56వ డివిజన్ పరిధిలోని సాయి సేవా ట్రస్ట్ లో దూలం క్రాంతి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. కేఆర్ దిలీప్ రాజు కేక్ కటింగ్ చేశారు. అనంతరం పిల్లలకు నోట్ బుక్స్, పెన్స్, పెన్సిళ్లు పంపిణీ చేసి తర్వాత అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం మాజీ సర్పంచ్ దూలం సదానందం గౌడ్, కాంగ్రెస్ నేతలు ఇమ్మడి రమేష్, దూలం అనిల్, జావేద్, కార్తీక గౌడ్, సుమన్, శివ, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు అండగా ఉంటాం

### సర్వోదయ వ్యవస్థాపక సభ్యుడు అభినవ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** 2013వ సంవత్సరంలో నా ముగ్గురు స్నేహితులతో కలిసి విద్యా రంగంలో ప్రభుత్వ పాఠశాలలను ముందు వరుసలో నిలిపేందుకు స్థాపించిన స్వచ్ఛంద సంస్థనే ఈ సర్వోదయ మిత్రమండలి అని దాని వ్యవస్థాపక సభ్యుడు, 60వ డివిజన్ కార్పొరేటర్ డా.దాస్యం అభినవ్ భాస్కర్ అన్నారు. గత నెల డిసెంబర్ 18న హనుమకొండ జిల్లాలోని మార్కజి, శాయంపేట, వడ్డేపల్లి, సోమిడి ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10వ తరగతి విద్యార్థులకు భౌతిక, రసాయన, గణితం, ఏరోస్పేస్ అంశాలలో ప్రతిభా పరీక్షను 600 మంది విద్యార్థులకు నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి పాఠశాల నుంచి మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన వారికి నగదు పురస్కారాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ వ్యవస్థాపక సభ్యుడు, దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్, 60వ డివిజన్ కార్పొరేటర్ డా.దాస్యం అభినవ్ భాస్కర్ హాజరై ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, శాయంపేట్ ఇంచార్జి హెడ్ మాస్టర్ దేవమనిలతో కలిసి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతిగా రూ.2000వేల నగదు పురస్కారం, జ్ఞాపిక, రెండో బహుమతిగా రూ.1500 నగదు పురస్కారం, జ్ఞాపిక, మూడో బహుమతిగా రూ.1000 నగదు పురస్కారం, జ్ఞాపిక, ప్రత్యేక బహుమతిగా జ్ఞాపికను ఇలా నాలుగు పాఠశాలల విద్యార్థులకు దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ సహకారంతో ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా విద్య, వైద్య రంగాల్లో మా సర్వోదయ, దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించామని, మన హనుమకొండలో వడ్డేపల్లిని , వికారాబాద్ జిల్లాలో గొట్టిముక్కుల ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకుని ఎన్నో సేవ కార్యక్రమాలను చేసుకొని నేడు నెమ్మదిగా మరిన్ని స్కూళ్లకు మా సేవలను విస్తరిస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు దేవమణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అండగా నిలుస్తున్న సర్వోదయ మిత్రమండలి, అలాగే ఒక ఉపయుక్త ప్రతిభా పరీక్షను నిర్వహించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, రాజిరెడ్డి, సదానందం, సర్వోదయ బాధ్యులు పిన్నింటి విజయ్ కుమార్, మోడెం రాజేష్, మద్దెల కార్తిక్, చుంచు కార్తికేయ, శివ, యువత కొల్లూరి ఆదిత్య, అభిలాష్, బయ్య కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



**వరంగల్ వాయిస్, కాటారం :** తొలి మహిళా ఉపాధ్యాయురాలు మాతా సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని ప్రసంగిస్తూ పూలే జీవిత ఆశయాలను ఆచరించాలని కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని పలు ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న మహిళలలో ఉత్తమ సేవలు కనబరిచినందుకు ఏడుగురిని ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షుడు గంట రాజబాబు తెలిపారు. పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని అమర్ చంద్ కళ్యాణమండపంలో ఎంపికైన ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఎంపికైన వారికి ప్రశంసా పత్రం, మెమొంటో, గోల్డ్ మెడల్, శాలువాతో పాటు మాత సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర పుస్తకాన్ని బహూకరించారు. ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాటారం జిల్లా పరిషత్ హై స్కూల్ పీజీ హెచ్ఎం ఉమారాణి, ధన్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోషల్ స్కూల్ అసిస్టెంట్ ఎండీ పర్వీన్, మండల పరిషత్ పాఠశాల బూడిదిపల్లి ఎస్జీటీ ఐ కవిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం గణితం స్కూల్ అసిస్టెంట్ బానోత్ కవిత, విలాసాగర్ యూపీఎస్ పాఠశాల ఎస్జిటి ఏ లత, ధన్వాడ అంగన్వాడీ టీచర్ కారెంగుల శ్రీలత, మర్రిపెల్లి మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.కల్యాణి, భూపాలపల్లి జిల్లా ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు గంట రాజబాబులను ఘనంగా సన్మానించి, అవార్డులు అందజేశారు. సంఘం జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ పాల్గొన్నారు.

## పరకాలను అభివృద్ధి పరచాలి



**వరంగల్ వాయిస్, పరకాల :** ఉద్యమ పురిటిగడ్డ పరకాలను గత పాలకులు పట్టించుకోకుండా నిర్లక్ష్యానికి గురిచేయడంతో నేడు ఒక కుగ్రామంగా మారిందని, నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి పరకాల మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు మొలుగూరి భిక్షపతి బీజేపీ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భిక్షపతి మాట్లాడుతూ గత పాలకులు పరకాలను అన్ని రకాలుగా అభివృద్ధికి అడ్డుపడ్డారని, మీరు నర్సంపేట అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, అదే విధంగా పరకాలను కూడా అన్ని రకాలుగా అభివృద్ధి పరచాలని కోరారు. అసంపూర్తిగా ఉన్న పనులన్నీ పూర్తి చేసి పరకాల ప్రజల ఆకాంక్షల నెరవేర్చాలని కోరారు. ఉద్యమ వీరుల పోరుగడ్డ పరకాలను అమరవీరుల జిల్లా చేసేందుకు కృషి చేయాలని కోరారు. దీనిపై పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ప్రతిపక్షాల సహాయ సహకారాలతో తన వంతు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘానాథ్, మేకల రాజావీర్, పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణాచారి పాల్గొన్నారు.

## శ్రీ మౌర్య హాస్పిటల్ ప్రారంభోత్సవం



**వరంగల్ వాయిస్, భీమారం :** హనుమకొండ భీమారంలో అరుణోదయ డిగ్రీ కాలేజ్ శ్రీ మౌర్య హాస్పిటల్ ను కేయూసీ సీఐ ఎం అబ్బయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో 36ఏళ్ల అనుభవం ఉన్న ప్రముఖ సీనియర్ జనరల్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ గుత్తికొండ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వాళ్ల పెద్ద కుమారుడు డాక్టర్ గుత్తికొండ మధుకర్ జనరల్ ఫిజీషియన్, డాక్టర్ హిమబిందు జనరల్ సర్జన్, వైద్య సేవలు ఇప్పుడు హన్మకొండలో అందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ మధుకర్ సీఐ అబ్బయ్యకు శాలువా కప్పి, పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గుత్తికొండ త్రిశూల్ మాట్లాడుతూ త్రినగరిలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేద ప్రజలకు అతి తక్కువ అవుట్ పేషంట్, ఇన్ పేషెంట్ ఫీజుతో వైద్య సేవలు అందించబడునని పేర్కొన్నారు. ఈసీజీ, ఇన్ పేషంట్, అవుట్ పేషెంట్ మెడికల్ ల్యాబ్ సౌకర్యం కలదని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రాథమిక పరికరాలతో ట్రీట్మెంట్ ఇవ్వబడునన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుకర్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ లక్ష్మీనారాయణ, సుమిత్, వసంత, సాయినీష్, సుహానా, ఆకృతి, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తాం

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి




**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** గ్రామాల్లోని ప్రజలందరికీ పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని లింగాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ తప్పెట రమేష్ అధ్యక్షతన జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని అభయహస్తం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలోని ప్రజలందరికి పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. అదేవిధంగా పాత లబ్దిదారులందరికీ యధాతథంగా పథకాలు అందుతాయని గత ప్రభుత్వం పేదోళ్ల కష్టాలు తీర్చకుండా వ్యక్తిగత అంశాలకే ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. గ్రామాల్లోని ప్రజలు అభయ హస్తం దరఖాస్తులను పూర్తి వివరాలతో నింపి సంబంధిత అధికారులకు అందించాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి పూల బొకేలు అందించి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తప్పెట రమేష్, మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, తహసీల్దార్ ఫణి కుమార్, ఎస్ఐ పస్తం శ్రీనివాస్, మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ మంగీలాల్, ఏపీఎం ఈశ్వరయ్య, ఐసీడీఎస్ సూపర్వైజర్ రాధ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, పంచాయతీ కార్యదర్శి శ్వేత, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, గ్రామ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## ములుగు జిల్లా ఎస్పీగా శబరీశ్



**వరంగల్ వాయిస్, ములుగు :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లాలో ఎస్పీలను బదిలీ చేశారు. ములుగు జిల్లాకు ఎస్పీగా శబరీశ్ ను నియమించారు. ఆయన హైదరాబాద్ క్రైమ్ డీసీపీగా పనిచేస్తూ ములుగు వచ్చారు. ములుగులో పనిచేస్తున్న ఎస్పీ గౌస్ ఆలం అదిలాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. అలాగే ములుగు జిల్లాలో ఓఎస్డీగా పనిచేస్తున్న అశోక్ కుమార్ ను భూపాలపల్లి జిల్లాకు బదిలీ చేశారు.

## మంత్రి దామోదర్ రాజ నర్సింహాకు సన్మానం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజానర్సింహాని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సచివాలయంలో గురువారం తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ జన్ను భాస్కర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి శాలువా, గౌతమ బుద్ధుడి ప్రతిమ తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అఖిల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దళారీలను ఆశ్రయించొద్దు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** దరఖాస్తుల కోసం, వాటిని పూరించేందుకు దళారీలను ఆశ్రయించరాదని, ప్రభుత్వమే అన్ని ఏర్పాట్లు చేసినట్లు మహబూబాబాద్ శాసనసభ్యుడు భూక్యా మురళి నాయక్ తెలిపారు. గురువారం ప్రజాపాలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ మండలం రెడ్యాల గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభయహస్తం పథకం కింద దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యుడు భూక్య మురళి నాయక్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మురళి నాయక్ హాజరై మాట్లాడుతూ నిరుపేదల ఆర్థిక అభివృద్ధి పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన అభయహస్తం కింద పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల విజ్ఞప్తి మేరకు రెడ్యాల, జమాళ్ళపల్లి, నడిగూడ, గడ్డిగూడెం గ్రామాల కు బస్సు సౌకర్యం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రహదారి విస్తరణ కూడా చేపడతామన్నారు. అనంతరం సభ ఆవరణంలో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో రమాదేవి, నియోజకవర్గ అధికారి సూర్యనారాయణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ చింతల లలిత, అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మానవసేవే మాధవ సేవ



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మానవసేవే మాధవ సేవ పరమార్ధంగా ప్రజలకు సేవ చేస్తున్న పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ హనుమాండ్ల రాజేందర్ రెడ్డి 67వ జన్మదిన సందర్భంగా తొర్రూరు పట్టణంలో నిరుపేదలైన 15 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 10కిలోల చొప్పున బియ్యం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం నాయకుడు పెదగాని సోమన్న కళావతి దంపతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, సీనియర్ నాయకులు నకిరకంటి కొమురయ్య, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, వద్లకొండ వెంకట సాయిలు, సోమ సత్తయ్య చారి, బొమ్మరబోయిన వెంకన్న, అల్వాల సోమయ్య, జంజీరాల మనోహర్, అల్లూరి కుశాల్, వేల్పుల వెంకన్న, మహిళా నాయకురాలు మహేశ్వరి, ధర్మారపు నాగన్న, పందుల యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ప్రజలకు యూత్ కాంగ్రెస్ చేయూత



**వరంగల్ వాయిస్, కాటారం :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరుణంలో ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు దారులకు దరఖాస్తులు పూరించడంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సహాయక చర్యలు చేపట్టారు. మంథని శాసనసభ్యుడు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీపాద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దరఖాస్తుల పూరింపులో సహాయక చర్యలు చేపట్టి, ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు. కాటారం మండల కేంద్రంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కొట్టే శ్రీహరి, సోషల్ మీడియా ప్రతినిధులు పసుల మొగిలి, చిలువేరు రూపేష్ తదితరులు హెల్ప్ కౌంటర్ లో పాల్గొని దరఖాస్తు దారులకు, ప్రజలకు గ్యారెంటీ పథకాల గురించి వివరించారు. ప్రజలకు కలిగిన సందేహాలను నివృత్తి చేశారు. ప్రజలు ఏ ఏ పథకాలకు అర్హులు అవుతారో అందుకు సంబంధించిన వివరాలను దరఖాస్తులో నమోదు చేయడం పట్ల ప్రజలు, మహిళలు యూత్ కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజాపాలన దరఖాస్తు అందజేత




**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని శివనగర్ రామాలయం హాల్ లో కాంగ్రెస్ నేత శామంతుల శ్రీనివాస్ కుటుంబం ఆరు గ్యారెంటీ పథకాల లబ్ధిదారుల దరఖాస్తులను గురువారం అధికారులకు అందశేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివనగర్ ప్రజలు ప్రజా పాలనా దరఖాస్తులను వెంటనే సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. శుక్రవారం నుంచి భూపేష్ నగర్ కమ్యూనిటీ హాల్ లో దరఖాస్తు లను స్వీకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయరాంచందర్, పట్టూరి సుధాకర్ కిరణ్, రాజు, వెంకట్, సత్యం, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఘన సన్మానం



**వరంగల్ వాయిస్, మరిపెడ :** మండల కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మరిపెడ మండల కమిటీ ఆధ్వర్యంలో 55మంది ఎస్ఎఫ్ఐ నాయకులు మరిపెడ గెస్ట్ హౌజ్ లో ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఎస్ఎఫ్ఐ వీరబాబు అనంతరం ఎమ్మెల్యే తో మాట్లాడుతూ విద్యార్థులకు కూడా స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం, మిస్ కాస్మోటిక్ చార్జెస్ పెంచాలని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థలు బలోపేతం చేయాలని ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కుమ్మరి కుంట్ల రమేష్, ఆర్యన్, సునీల్, సాయి, ప్రదీప్, మోహన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**వరంగల్ వాయిస్, కాజీపేట:** కాజీపేట 47డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మైసారాపు సిరిల్ లారెన్స్, సిలువేరు విజయభాస్కర్, మాజీ కార్పొరేటర్ గోల్కొండ రాంబాబు, పోగుల శ్రీనివాస్, పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ కార్యాలయం గాంధీభవన్ లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దీప దాస్ మున్షి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## ఫిజియో పెయిన్ రిలీఫ్ సెంటర్ ప్రారంభం



**వరంగల్ వాయిస్, మరిపెడ:** మండలంలోని స్వామి హాస్పిటల్ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గ ఫిజియో పెయిన్ రిలీఫ్ సెంటర్ ను గురువారం డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ప్రారంభించారు. డాక్టర్ ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి, కాలం రవీందర్ రెడ్డి, షేక్ అఫ్జల్, షేక్ తాజుద్దీన్, షేక్ ఖలీల్, షేక్ ఖాదర్, ఎండీ అప్సర్, గుగులోతు రవి నాయక్, గుగులోతూ నాన్యనాయక్, మూడ్ శ్రీకుమార్, గుగులోతు విష్ణు, గంగయ్య, రవికాంత్, వెంకన్న, మాజీ వార్డ్ మెంబర్ గుండగాని వెంకన్న, గుండగాని వేణు, రాజు, బీసీ యాకయ్య, మక్బుల్, టి మహేష్, వీరన్న, వెంకన్న, నవీన్ పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ సినిమా
గురువారం 04, జనవరి 2024


# రవితేజ ఈగిల్ విడుదల వాయిదా పడిందా?



మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా చిత్రం ఈగల్ సంక్రాంతి బరినుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. కార్తీక్ ఘట్టమనేని ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ఈ మూవీలో అనుపమపరమేశ్వరన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. కావ్య థాపర్ మరో కీలక పాత్రలో నటిస్తోంది. సంక్రాతి కానుకగా ఈ సినిమాను జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో ఈ సినిమాకు సంబంధించిన లేటెస్ట్ అప్‌డేట్‌ల కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈగల్ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఈగల్ సినిమాకు సెన్సార్ బోర్డ్ యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. ఇక ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ ఒక్క కట్ కూడా చెప్పకపోవడం విశేషం. అయితే ఈ సినిమా వాయిదా పడనున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఈ విషయమే సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇప్పటికే సంక్రాంతికి బాక్సాఫీసు వద్ద మహేష్ బాబు 'గుంటూరు కారం', వెంకటేష్ 'సైంధవ్' సినిమాలు థియేటర్‌లు బుక్ చేసుకోగా.. ఉన్న కొన్ని థియేటర్‌లను 'హనుమాన్' దక్కించుకున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ఈగల్ విడుదల అవ్వడం ఆ మూవీకి పెద్ద మైనస్ అవుతుందని.. దీనిని వాయిదా వేసుకోవడమే బెటర్ అని నిర్ణయించినట్లు చెపుతున్నారు.

# లేడీ విలన్‌గా మెప్పించనున్న ప్రగ్యాజైస్వాల్



యువ నటుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రస్తుతం సాగర్ కె చంద్ర  దర్శకత్వంలో ఓ యాక్షన్ సినిమా చేస్తున్నారు. ఈ చిత్రాన్ని రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మాతలుగా, తమ నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ మీద నిర్మిస్తున్నారు. నిన్న చిత్ర కథానాయకుడు బెల్లంకొండ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్ర నిర్వాహకులు ఈ సినిమా నుండి అతని లుక్ ను విడుదల చేశారు. అలాగే ఈ చిత్రానికి 'టైసన్ నాయుడు' అనే టైటిల్ కూడా పెట్టినట్టుగా అధికారికంగా చెప్పారు. ఇందులో బెల్లంకొండ శ్రీనివాస్‌ను పాత్ర బాక్సింగ్ ఎక్స్ పర్ట్, లెజెండ్ మైక్ టైసన్ అభిమానిగా పరిచయం చేసే గ్లింప్స్ ఆసక్తికరంగా వుంది. బెల్లంకొండ ఈ సినిమాలో ఒక పోలీసాఫీసరుగా నటిస్తున్నారు. అతనికి మైక్ టైసన్ అంటే ఇష్టం కాబట్టి, టైసన్ నాయుడు అని పేరు పెట్టుకున్నట్టుగా విడుదల చేసిన ప్రచార చిత్రం చూస్తే అర్థం అవుతోంది. అయితే ఈ సినిమాలో బెల్లంకొండ ఢీ కొట్టబోయేది ఒక పవర్ ఫుల్ లేడీని అని సమాచారం. దర్శకుడు సాగర్ చంద్ర ఈ సినిమాలో లేడీ విలన్ అయితే బాగుటుంది అని చాలామందిని అనుకొని, చివరికి ఆ నటిని పెట్టుకున్నట్టుగా ఒక సమాచారం. ఇంతకీ ఆమె ఎవరో అనుకుంటున్నారా, ఆమె మరెవరో కాదు ప్రగ్యా జైస్వాల్ అని తెలిసింది. ఇంతకు ముందు క్రిష్ జాగర్లమూడి సినిమా 'కంచె' సినిమాతో తెలుగు తెరకి పరిచయం అయ్యారు. ఆ తరువాత మరికొన్ని తెలుగు సినిమాలలో నటించారు, అందులో బెల్లంకొండ శ్రీనివాస్ నటించిన 'జయ జానకి నాయకా' సినిమాలో కూడా నటించారు. ఆమధ్య విడుదలైన బాలకృష్ణ  సినిమా 'అఖండ' లో కథానాయకురాలిగా నటించారు ప్రగ్యా జైస్వాల్. ఆమె తనకి నచ్చిన పాత్రలనే చేస్తూ కొన్ని సినిమాలు మాత్రమే ఒప్పుకుంటున్నారు. ఇప్పుడు ఈ 'టైసన్ నాయుడు' లో ఆమె విలన్ పాత్ర చేస్తున్నట్టుగా తెలిసింది. ఈమె కన్నా ముందు చాలామందిని అనుకున్నా, కొత్తగా ఉండాలని చెప్పి ప్రగ్యా జైస్వాల్ ని ఇందులో తీసుకున్నట్టుగా తెలిసింది. ఈ సినిమా షూటింగ్ కూడా జరుగుతోంది. ఈ సినిమాకి భీమ్స్ సిసిరోలియో నేపథ్య సంగీతం సమకూరుస్తున్నారు.



# మీనాక్షి లుక్ విడుదల

'గుంటూరు కారం'లో ఇద్దరు హీరోయిన్లు ఉన్నారు. అయితే... ఇప్పటి వరకు శ్రీ లీల మాత్రమే హైలైట్ అవుతూ వచ్చారు. 'కుర్చీ మడతపెట్టి...' పాట గానీ, అంతకు ముందు వచ్చిన 'ఓ మై బేబీ'లో గానీ సూపర్ స్టార్ మహేష్ బాబుతో పాటు ఆమె స్టెప్పులు వేశారు. సినిమాలో శ్రీ లీలతో పాటు మరొక హీరోయిన్ కూడా ఉన్నారు. ఇవాళ ఆమె లుక్ విడుదల చేశారు. గుంటూరు కారం' సినిమాలో మహేష్ బాబు సరసన మరొక కథానాయికగా మీనాక్షి చౌదరి నటించారు. ఇవాళ ఆమె ఫస్ట్ లుక్ విడుదల చేశారు. రాజీ పాత్రలో ఆమె నటిస్తున్నట్లు తెలిపారు. రమణ పాత్రలో మహేష్ నటిస్తున్న సంగతి తెలిసిందే. రమణతో రాజీ అంటూ లుక్ విడుదల చేశారు. టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, శ్రీలీలా ప్రధాన పాత్రల్లో వస్తున్న తాజా  చిత్రం గుంటూరు కారం టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన 'కుర్చీ మడతపెట్టి..' పాట పర్‌ఫెక్ట్ మాస్ నంబర్‌గా ఆకట్టుకుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో ఈ సినిమాకు సంబంధించిన లేటెస్ట్ అప్‌డేట్‌ల కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ మీనాక్షి చౌదరి ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో మీనాక్షి చౌదరి లంగావోణీలో ఉండగా.. మహేష్ భుజంపై చేతులు వేసి క్యూట్ లుక్‌లో కనిపిస్తుంది.

వరంగల్ వాయిస్ Evening Daily
గురువారం 04, జనవరి 2024
www.warangalvoice.net

### ఆరోగ్యం, ఐశ్వర్యాన్ని ప్రసాదించే..

# అనగాష్టమి వ్రతం

**పాల్గొన్న వేయి జంటలు | భక్తులతో కిటకిటలాడిన దత్త క్షేత్రం**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ నగరం ములుగు రోడ్ లోని శ్రీ గణపతి సచ్చిదానంద వరద దత్త క్షేత్రంలో గురువారం వేయి జంటలతో నిర్వహించిన సామూహిక అనగాష్టమి వ్రతాలను భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ప్రతి ఏడు మార్గశిర బహుళ అష్టమి రోజున ప్రధాన అనగాష్టమి వ్రతాన్ని దత్త క్షేత్రంలో నిర్వహించడం ఆనవాయితీగా సాగుతోంది. నిర్వహణలో భాగంగా దత్త ప్రచారక్ కొక్కుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అనగాష్టమి వ్రతాన్ని ఆచరించడం ద్వారా ఆరోగ్యం, ఐశ్వర్యంతో పాటు విద్య, వివాహాలు జరుగుతాయన్నారు. గురు అనుగ్రహంతో సకల సౌభాగ్యాలు లభిస్తాయని వివరించారు. అనంతరం మహా మంగళ హారతి, నైవేద్యాల నివేదన చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదానంలో సుమారు రెండు వేల మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వైవీ వామన్ రావు, డాక్టర్ కంటం లక్ష్మి నారాయణ, డాక్టర్ వద్దిరాజు శరవాణి, చకిలం ఏకాంబరం, విజేందర్ రెడ్డి, గ్రానైట్ శ్రీనివాస్, మేడిశెట్టి కుమారస్వామి, ఓం ప్రకాష్, వడిచర్ల శ్రీనివాస్ ఆలయ అర్చకులు రాపాక గోపి కృష్ణ శర్మ, ఆలయ మేనేజర్ వెలిది రవి, వాలంటీర్లు, భక్తులు పాల్గొన్నారు.







# గురుకులాల్లో ప్రవేశాలకు ఆహ్వానం

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రభుత్వ విద్యాసంస్థలు, గురుకులాల్లోనే విద్యార్థులకు నాణ్యమైన, గుణాత్మక విద్య అందించేందుకు పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ చాంబర్ లో ఉమ్మడి గురుకులాల్లో 5 వ తరగతి ప్రవేశ పరీక్ష ద్వారా దరఖాస్తులు స్వీకరణ పోస్టర్లను జిల్లా గురుకులాల సమన్వయ అధికారి ఆర్.సమ్మయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలకు దీటుగా నిర్వహిస్తున్న గురుకులాల్లో సీటు సాధించడం వారి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడమే అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గురుకులాల్లో 5 వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 6 వరకు రూ.100 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2023-24 లో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకొనుటకు అర్హులన్నారు. ఈ ఉమ్మడి గురుకుల ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, సూపరింటెండెంట్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# 5వ తరగతిలో ప్రవేశాలకు ఆహ్వానం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ హేమలత ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు ఈనెల 6వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11వ తేదీన నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ హేమలత కోరారు.



# బ్రహ్మకుమారీల స్వర్ణోత్సవం

**6,7 తేదీల్లో వేడుకలు**

**నగరంలో ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం వారి విభాగం వరంగల్ నగరంలో ప్రారంభించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 6, 7 తేదీల్లో హనుమకొండ హంటర్ రోడ్డులోని 'డి' కన్వెన్షన్ లో స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు హనుమకొండ బ్రాంచ్ బాధ్యురాలు ఈశ్వరీయ బ్రహ్మకుమారి విమల ఒక ప్రకటనలో తెలిపారు. 1973 లో ప్రారంభించిన ఈ సంస్థ గడచిన 50 సంవత్సరాలలో అందరి సహకారంతో అభివృద్ధి చెంది ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 66 శాఖలతో విరాజిల్లుతోందన్నారు. అంకిత భావంతో సేవలను అందించే 130 మంది సమర్పిత అక్కయ్యలతో వేలాదిమంది సభ్యులను కలిగి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు రాజయోగం, మెడిటేషన్, ఆధ్యాత్మిక చింతన, మానసిక ప్రశాంతత, ఉన్నత, నైతిక విలువలను పెంపొందించి ఆదర్శవంతం అయిన సమాజ నిర్మాణం కొరకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. 6వ తేదీ ఉదయం 10 గంటలనుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించనున్న స్వర్ణోత్సవాల ప్రారంభ వేడుకల్లో వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొంటారన్నారు. అదే రోజు సాయంత్రం నాలుగున్నర నుంచి రాత్రి 8.30గంటల వరకు నిర్వహించే వేడుకల్లో జిల్లాకు చెందిన మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనమండలి సభ్యులు, జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన శాసనసభ్యులు పాల్గొంటారన్నారు. ఈ వేడుకల్లో గౌరవ అతిథులుగా మౌంట్ అబూ నుంచి వచ్చిన రాజయోగిని బ్రహ్మకుమారి సంతోష్ దీదీ జి, సుదేశ్ దీదీజి తమ ఆశీస్సులు అందజేస్తారని విమల తెలిపారు. 7వ తేదీ ఉదయం బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం పరివారానికి ప్రత్యేకంగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. డీపీఆర్వో కార్యాలయం విశ్రాంత అధికారి బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం కార్యక్రమాల పట్ల అభిరుచి కలిగిన జి.విధు మౌళి మాట్లాడుతూ ఈ స్వర్ణోత్సవాల్లో భాగంగా 6వ తేదీ సాయంత్రం 5.30 గంటలనుంచి అరగంట పాటు ప్రఖ్యాత ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజుతో మీ ఆరోగ్యం మీ చేతుల్లో అను అంశంపై ప్రసంగం ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరిస్తాయనన్నారు. ప్రజలందరూ ఈ స్వర్ణోత్సవ సంబరాల్లో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



# గృహ'లక్ష్మి' ఇవ్వండి

**బిల్లులు మంజూరు చేయాలి**

**కలెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే చల్లా వినతి**

**వరంగల్ వాయిస్, పరకాల :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకంలో భాగంగా పరకాల నియోజకవర్గంలో నూతనంగా ఇండ్లు నిర్మాణం చేపట్టిన మూడు వేల మంది లబ్ధిదారులకు వెంటనే బిల్లులు మంజూరు చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం మేనిఫెస్టోలో భాగంగా ఆరు గ్యారెంటీల్లోని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో మొదటి ప్రాధాన్యంగా గృహలక్ష్మి లబ్ధిదారులను చేర్చి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలన్నారు. గృహలక్ష్మి పథకంలో రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందుతుందన్న ఉద్దేశంతో లబ్దిదారులంతా పాత గృహాలను కూల్చేసి నూతన ఇండ్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడి ఇంటిని అధికారులు నేరుగా పరిశీలించి మంజూరు పత్రాలు అందచేయడం జరిగిందన్నారు. ఇప్పుడు ప్రభుత్వం మారగానే గృహలక్ష్మి పథకం రద్దు చేసినట్లు ఉత్తర్వులు విడుదల చేశారన్నారు. మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని ప్రకటిస్తే ప్రస్తుతం పురోగతిలో ఉన్న ఇండ్ల లబ్ధిదారులు రోడ్డున పడుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లు లేని నిరుపేదల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాలని చల్లా ధర్మారెడ్డి కోరారు.



# ఉచితంగా బ్లాంకెట్ల పంపిణీ

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కూరగాయల మార్కెట్ లోని తెలంగాణ పొదుపు, మార్కెటింగ్ సహకార సంఘం అధ్యక్షుడు బిట్ల కృష్ణ ఆధ్వర్యంలో గురువారం వృద్ధులు, యాచకులు, ఫుట్ పాత్ లపై పడుకునే అనాథలకు బ్లాంకెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మార్కెట్ జేడీఎం, డీడీఎం చేతుల మీదుగా జరిగిన ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ శీను నాయక్, రాయిశెట్టి శీను, పాపని భాస్కర్, శేఖర్, సామల రాజు, సూరన్న, ప్రకాష్, రహీం, రంజిత్, సర్వర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com